

డెంగ్యూతో చేర్యాల వాసి మృతి

చేర్యాల, నవంబరు 19: డెంగ్యూ బారినపడిన చేర్యాల పట్టణానికి చెందిన కాటం భాస్కర్(44) మంగళవారం మృతి చెందాడు. కొద్దిరోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన భాస్కర్‌కు వైద్య పరీక్షలు జరిపారు. డెంగ్యూ నిర్ధారణ కావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మంగళవారం మృతి చెందాడు. కొన్నాళ్లుగా భాస్కర్ హైదరాబాద్‌లోని 104 సర్వీస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.




ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి, దివంగత బొప్పరాజు లక్ష్మీకాంతారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పొన్నం

సహకార సంఘాల అభివృద్ధికి తోడ్పడుతా

- నా రాజకీయ జీవితానికి సహకార రంగమే తొలిమెట్టు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : సహకార సంఘాలు మరింత బలోపేతం కావడానికి తోడ్పాటునందిస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలో సహకార సంఘ నూతన భవనాన్ని ప్రారంభించి, సహకార సంఘ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత బొప్పరాజు లక్ష్మీకాంతారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సహకార వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తన రాజకీయ జీవితానికి సహకార రంగమే తొలిమెట్టు అని వెల్లడించారు. హుస్నాబాద్ సహకార సంఘం నుంచి రైతులకు రూ.504కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. సభ్యులు ఎక్కువగా ఉండి రుణం తీసుకునే వారు తక్కువగా ఉంటే ప్రయోజనం ఉండదన్నారు. అక్కన్నపేట మండలం చౌటపల్లిని పారిశ్రామిక ప్రాంతంగా మారుస్తామని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టి భూములు తీసుకోమన్నారు. హుస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యేలు దివంగత దేశిని చినమల్లయ్య, బొమ్మ వెంకటేశ్వర్లు విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. గౌరవెల్లి రిజర్వాయర్‌పై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు ఉందని, దీనిని చర్చల ద్వారా పరిష్కారం చేసుకుందామన్నారు. గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్లను నింపుకుని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సహకార బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత తదితరులున్నారు.

సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహిళలు, యువత సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందుతూ ఆర్థికంగా ఎదుగాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఆయన సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డితో కలిసి సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సెట్విన్ శిక్షణ కేంద్రాలు హైదరాబాద్ జంటనగరాల్లో 19, జిల్లాలో నాలుగు ఉన్నాయని, కొత్తగా ఐదు రానున్నాయని తెలిపారు. మహిళలు ఇంట్లోనే కూర్చొని ఆదాయం పెంచుకునే విధంగా సెట్విన్ వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తుందన్నారు. దేశాల్లో ఉద్యోగాల కల్పనకు టాంకాం ద్వారా హుస్నాబాద్‌లో క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎండీ వేణుగోపాల్, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ తదితరులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తాలో ప్రజాపాలన సాంస్కృతిక కళాబృందాల ప్రచార రథాలను మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని బుడిగ జంగాల కాలనీలో మంత్రి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరాగాంధీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి రవీందర్, బంక చందు, మంజులారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు చేరని చేపపిల్ల



- లక్ష్యం సగానికి కుదించినా అతీగతీ లేదు
- మంత్రి నియోజకవర్గానికే పరిమితం
- దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేటకు మొండిచేయి
- చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు



దుబ్బాక, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో చెరువుకు చేరాల్సిన చేపపిల్ల మాయమైంది. అదను దాటినా ఇప్పటివరకు ఒక్క చేప విత్తనం చెరువుకు చేరలేదు. కేవలం జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గానికి పరిమితమైంది. జిల్లాలోని మిగతా నియోజకవర్గాలకు మొండిచేయి చూపారు. రెండేళ్ల నుంచి లక్ష్యానికి మించి చేపపిల్లలను అందించగా, ఈసారి లక్ష్యాన్ని సగానికి కుదించినా అతీగతీ లేదు. ఇన్నాళ్లు మురిపించిన ప్రభుత్వం చివరికి చెరువుల్లో ఉచిత చేపవిత్తనాలను వదలకపోవడం మత్స్యకారుల ఆశలు ఆవిరయ్యాయి.

2.21 కోట్ల లక్ష్యం

గతేడాది జిల్లాలో 4.50 కోట్ల చేపపిల్ల విత్తనాలను చెరువుల్లో వేశారు. జిల్లాలోని 1715 చెరువుల్లో ఉచితంగా వీటిని విడుదల చేశారు. ఈసారి సుమారు 2.21 కోట్ల చేపపిల్లలను చేర్చాలనే లక్ష్యంగా ప్రభుత్వం టెండర్‌ను ప్రకటించింది. గతేడాది మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో సుమారు 27లక్షల చేపపిల్లలను విడిచారు. ఈసారి కుదించిన లక్ష్యానికి తగినట్టుగా మల్లన్నసాగర్‌లో 13.40 లక్షలను వదలాలని నిర్దేశించుకున్నారు. కానీ ఇంతవరకు ఒక్క చేపపిల్లను వదిలిన దాఖలులేవు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో మాత్రమే పంపిణీ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 166 చెరువుల్లో 24.40 లక్షల చేపలను విడుదల చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకోగా 12.34 లక్షల చేపపిల్లలను వదిలారు. మంత్రి ఒత్తిడితో ఈమాత్రమైనా చేపవిత్తనాలను వేసి కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లో ఒక్క చేపపిల్ల కూడా చెరువులకు చేరలేదు.

పాత బకాయిలు

కరీంనగర్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాలో మాత్రమే చేపపిల్లల ఫాంలు ఉన్నాయి. అందులో రాష్ట్రం మొత్తం సరిపడే విత్తనాల ఉత్పత్తి అంతంత మాత్రంగానే జరుగుతుంది. గతంలో ఆంధ్ర ప్రాంతంలోని కైకలూరు, భీమవరం, రాజమండ్రి లాంటి ప్రాంతాల్లో ఉన్న చేపవిత్తన ఫామ్‌ల నుంచి కొనుగోలు చేసి తీసుకుని వచ్చేవారు. సకాలంలో బిల్లులు వస్తాయనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు అప్పు చేసైనా చెరువులకు అందించేవారు. ఈసారి ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. గతేడాది బిల్లులు ఇంకా

మిగతా 8వ పేజీలో

జిల్లాలో చేప పిల్లల విడుదల లక్ష్యం

రిజర్వాయర్	చేపపిల్లలు
మల్లన్నసాగర్	13.40 లక్షలు
కొండపోచమ్మ	7.17 లక్షలు
రంగనాయకసాగర్	6.60 లక్షలు

నియోజకవర్గాల వారీగా..

నియోజకవర్గం	చెరువులు	లక్ష్యం (లక్షల్లో)
హుస్నాబాద్	166	24.40
గజ్వేల్	612	54.55
దుబ్బాక	560	69.63
సిద్దిపేట	226	34.95

శభాష్ రమేష్

- కౌలు భూమిలో సేంద్రియ సాగు
- ఐదేళ్లుగా కూరగాయలు పండిస్తున్న యువరైతు
- తక్కువ పెట్టుబడి.. అధిక దిగుబడి
- సంతల్లో నేరుగా అమ్మకాలు

7

దున్నకుండానే మక్క సాగు

- జీరో టిల్లేజీ పద్ధతిలో మొక్కజొన్న పంట
- ఖర్చు, నీరు ఆదా.. అధిక దిగుబడి
- ఆసక్తి చూపుతున్న అన్నదాతలు

7

గిడ్డంగి ఉన్నా.. ఉపయోగించుకోరేం?

- లక్షలతో నిర్మించినా నిరుపయోగమే
- పౌరసరఫరాల గిడ్డంగి చుట్టూ పిచ్చి మొక్కలు, గడ్డి పొదలు
- మందుబాబులకు అడ్డా

8

ఎన్ఎల్ఎం స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

7

- పశు సంవర్ధకశాఖ జేడీ వెంకట్‌రెడ్డి

చలి పంజా

- సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు
- ఉమ్మడి జిల్లా గజగజ

మెదక్ అర్బన్/కోహీర్, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత శీతాకాలంలో మొదటిసారిగా ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్‌కు పడిపోయింది. మంగళవారం సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 9.5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ఉమ్మడి జిల్లాలో మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 9 నుంచి 12 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. సాయంత్రం 5 గంటలు దాటిందంటే చలి గజగజ వణికిస్తోంది. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్ 11.1, మాల్చెల్మ 11.2, అల్మాయిపేట 11.3, అల్గోల్ 11.4 కంగ్టి అన్నాసాగర్ 11.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మెదక్ జిల్లాలోని శివ్వంపేట 11.5, కొత్తపేట 11.8, డి.ధర్మారం 11.9 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా అంగడికిష్టాపూర్ 11.5, కొండపాక, పోతారెడ్డిపేట 11.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శీతలగాలుల ప్రభావంతో వాతావరణం పూర్తిగా చల్లబడి చలి పెరిగిందని వాతావరణశాఖ నిపుణులు పేర్కొంటున్నారు. చలి తీవ్రత మరో వారం రోజుల వరకు కొనసాగవచ్చని తెలిపారు. ఉదయం వేళ పొగమంచు కమ్మేస్తోంది. దీంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వస్తోంది. వేకువజామున పనులకు వెళ్లే పారిశుధ్య కార్మికులు, పేపర్ బాయ్‌లు, పాల వ్యాపారులు చలి కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.



చలిమంట వేసుకున్న కోహీర్‌వాసులు

సన్నరకం వడ్లు మొత్తం కొనుగోలు చేయాలి

- సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ డీఎస్ చౌహాన్

సిద్దిపేట కలెక్టరేట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించకుండా, సన్నరకం వడ్లను మొత్తం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే సేకరించాలని సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ డీఎస్ చౌహాన్ ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టర్ మనుచౌదరితో కలిసి గజ్వేల్ మార్కెట్ యార్డ్, కొండపాక మండలం దుద్దెడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులను తెలుసుకున్నారు. ధాన్యం సేకరించిన డబ్బు రెండు రోజుల్లోనే జమ అవుతుందని రైతుల నుంచి తెలుసుకుని అధికారులను అభినందించారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ మనుచౌదరి, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ధాన్యం వేగంగా కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. అగ్రిమెంట్ ఇచ్చిన మిల్లర్లతో పాటు డిపార్టర్ల నుంచి రికవరీ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సివిల్ సప్లయ్ డీఎం ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం ప్రజాపాలన ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. సిద్దిపేట, గజ్వేల్ డివిజన్లకు చెందిన రెండు వాహనాలను ప్రారంభించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు సమర్థవంతంగా తీసుకెళ్లాలని కళాకారులకు సూచించారు.



ప్రజాపాలన ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డీఎస్ చౌహాన్, కలెక్టర్ మను చౌదరి

ప్రభుత్వాస్పత్రి శానిటేషన్ ఏజెన్సీకి రూ.50వేల జరిమానా

సిద్దిపేట టౌన్, నవంబరు19(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అనుబంధ మెడికల్ కళాశాలలోని శానిటేషన్ ఏజెన్సీ నిర్వాహకులు రోజు వారి చెత్త సేకరణలో భాగంగా హానికర చెత్తను వేరు చేయకుండా ఇచ్చినందుకు రూ.50 వేల జరిమానా విధించినట్లు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని పలు వార్డుల్లో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ మాట్లాడుతూ హానికర చెత్తను కలిపి ఇవ్వకుండా, వేరుచేసి ఇవ్వాలని ఏజెన్సీకి పలుమార్లు సూచించినా వారిలో మార్పు రాలేదన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను వేరుచేసి ఇవ్వాలని చెప్పారు. అనంతరం పట్టణంలోని మైత్రివనం హౌసింగ్ బోర్డు పార్కుల నిర్వహణను పరిశీలించారు. పార్కులలో పిల్లలు ఉదయం, సాయంత్రం స్నేహితులతో కలిసి ఆడుకునేలా ఆటస్థల పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు పక్కన చెత్తను కాల్చడం గమనించి, చెత్త కాల్చిన వారిని పిలిచి మరోసారి ఇలా చెత్తను కాల్చినట్లయితే చర్యలు తీసుకుంటామని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
కార్ అండ్ బైక్ రేస్



నవంబర్ నెల కూపన్ నంబర్ - 2

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది నవంబర్ నెల రెండవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి నాలుగు నెలలు అయిన తర్వాత మొత్తం 12 కూపన్లను నాలుగు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
ప్లాట్ నం. 76, రోడ్ నం. 70, అశ్వని ఎన్‌క్లేవ్, హుడా హైట్స్,
జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 034
Contact : DGM: 9985411028,ACM: 9985411026

వైద్యుల సూచనతోనే యాంటీబయాటిక్స్ వాడాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి పల్వన్‌కుమార్

వర్గల్, ములుగు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : వైద్యాధికారుల సూచన మేరకు మాత్రమే యాంటీబయాటిక్స్ మందులు వాడాలని జిల్లా వైద్యాధికారి పల్వన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్, ములుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ల్యాబ్‌లో నిర్వహిస్తున్న రక్త పరీక్షల నమూనాల రికార్డులను, ఫార్మసీలో మందుల వివరాలను, వ్యాక్సిన్‌లతో పాటు వాటి నిర్వహణ తీరును పరిశీలించారు. పేషెంట్ల వద్దకు వెళ్లి ఆరోగ్య సమాచారాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ప్రజలు డాక్టర్లు సూచించిన యాంటీబయాటిక్స్ మందులు మాత్రమే వాడాలని, అనవసరంగా ఇవి ఎక్కువగా తీసుకోవడం వలన ఇన్‌ఫెక్షన్ వచ్చినప్పుడు శరీరం స్పందించకపోవడం, వ్యాధి నిరోధక తగ్గడంతో మరణాలు సంభవించే ప్రమాదం ఉంటుందన్నారు. అప్పుడు ఆ మందులు కూడ పనిచేయకపోవడంతో వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ఇతరులకు సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి నెలా 25కు తగ్గకుండా సాధారణ ప్రసవాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరుచుకోవాలని, ఐపీ సంఖ్య పెంచాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న పల్వన్ కుమార్

బస చేసే విదేశీయుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- సీపీ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట క్రైం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటల్, లాడ్జ్, రిసార్ట్‌లలోకి బస చేయడానికి వచ్చే విదేశీయుల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.అనురాధ మంగళవారం ఓ ప్రకటనలో ఆదేశించారు. ఎప్పుడు వచ్చారు, ఎందుకు వచ్చారు, ఎప్పుడు వెళుతున్నారు తదితర వివరాలను నమోదు చేయాలని తెలిపారు. వారి ఐడీ కార్డులను చెక్‌చేయాలని పేర్కొన్నారు. విదేశీ సందర్శకుల బస వివరాలు నమోదు చేయని హోటళ్లు, లాడ్జ్, రిసార్ట్స్ బస చేసే ప్రదేశాల యాజమాన్యంపై 1946 విదేశీయుల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ ఒక ప్రకటనలో వివరించారు.

రోడ్లపై ధాన్యాన్ని వెంటనే తరలించాలి

● తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి

మనోహరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రైతులు రోడ్లపై పోసిన ధాన్యాన్ని వెంటనే తొలగించాలని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కేంద్రంలోని దండుపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి, మాట్లాడారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని రైతులు వెంటనే తీసేయాలన్నారు. కొనుగోలు సిబ్బందితో మాట్లాడుతూ వారంరోజుల్లో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని సూచించారు. ధాన్యం రోడ్లపై పోయడంతో ప్రయాణికులకు రాత్రివేళల ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. వారంరోజుల్లో రోడ్డుపై పోసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని డీఎస్పీ వెంకట్‌రెడ్డి రైతులకు తేలియజేశారు. ఆయన వెంట తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

'ఆర్టీసీ కార్మికులపై వేధింపులు ఆపాలి'

సంగారెడ్డి రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.సాయిలు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట మంగళవారం సీఐటీయూ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 డిసెంబరు నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేఎంపీఎల్ తేవాలని అధికారులు డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ధర్నాలో సీఐటీయూ నాయకులు యాదిగిరి, బాబురావు, అశోక్, శివ, మహేశ్, వెంకటేశ్, రాజు, రాజేష్, నర్సింహులు, లక్ష్మయ్య, నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రుక్మిణీ పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు



కందిలోని రుక్మిణీ పాండురంగస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

కంది, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కందిలోని రుక్మిణీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్తలు సునీల్ దేశ్‌ముఖ్, దీపక్ దేశ్‌ముఖ్ పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఉదయం ప్రత్యేక పూజలు, ధ్వజారోహణం, అంకురార్పణ నిర్వహించారు. రాత్రి ఎదుర్కోళ్లు, బలిహరణం జరిగాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కల్యాణం, గురువారం గరుడసేవ, ఊరేగింపు, గోపాల కాలువ కార్యక్రమాలు, శుక్రవారం రథోత్సవం అనంతరం వారంరోజుల పాటు జాతర ఉంటుంది.

25న భూలక్ష్మీ అఖండ కోటి దీపారాధన

వట్‌పల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : వట్‌పల్లి మండలం దుద్యాల గ్రామంలో గల శ్రీగిరి శేషాద్రినాథ హరిహర మహాక్షేత్రం సర్వేశ్వరాపురంలో ఈనెల 25న భూలక్ష్మీ అఖండ కోటి దీపారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

గోకర్ణేశ్వర ఆలయంలో కల్యాణోత్సవం



రేగోడు గోకర్ణేశ్వర ఆలయం

రేగోడు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసాన్ని పురస్కరించుకుని రేగోడు గోకర్ణేశ్వర, వీర హనుమాన్ ఆలయంలో బుధవారం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం నిర్వహిస్తున్నామని, ఇందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పూజారి మహేష్‌స్వామి తెలిపారు. ఈ కల్యాణాన్ని కల్లేటి సంధ్యారాణిఅశోక్ కుమార్, మునిగ్యాల వసుంధర శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నేడు పోచమ్మతల్లి ఆలయ చతుర్థ వార్షికోత్సవం

కొండాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కొండాపూర్ మండలం గొల్లపల్లిలోని పోచమ్మతల్లి ఆలయ చతుర్థ వార్షికోత్సవాలను జరుపుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచనం మొదలుకొని అమ్మవారికి పంచామృత అభిషేకం, మూలమంత్ర, పూర్ణాహుతి హోమాలను నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

WATCH AND ENJOY PAID PREMIER SHOWS TOMORROW

AMB CINEMAS : 7.00pm,7.10pm,7.25pm

AAA SATYAM : 7.15pm | PVR FORUM MALL : 7.55pm

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | సాయిరంగ 70 - మియాపూర్
వైజయంతి 70 - నాచారం | రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ | జ్యోతి 70 - ఆర్.సి.పురం

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్


GLOBAL CINEMAS RELEASE

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



DEEPA ARTS

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల

SUNNY LEONE in & as



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

VIISION MOVIE MAKERS THRU PARAMJYOTHI FILMS

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS RELEASE



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తారకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ 2.15,9.00
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.00,6.00 | సూపర్ 70 - బాలాపూర్ 11.15,6.15
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15 | అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45 | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30 | భుజంగ 70 - జీడిమెట్ల 11.30,2.30,6.00,9.00
విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మి క.మం. - అల్వాల్ 6.30,9.30
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - చిలకలగూడ 11.15,6.15 | కృష్ణ 70 - కాటెదాన్ 11.15,2.15,6.00
శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00 | లక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00 | ముకుంద్ 70 - మేడ్చల్ 2.00,9.00

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.00,1.20,4.10,7.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10,1.15,3.55,7.35,10.40

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30,5.00,10.45 | జీఎస్ఎమ్ - మదీనగూడ 11.15,2.50,6.25,10.00 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.00,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.10,7.40 | నెక్సస్ సత్య - కవాడిగూడ 11.15,2.50,6.25,10.00 | సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15,1.15,4.15,7.40,11.10 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.25,3.00,6.35,10.10 | సినిమాస్ - చందానగర్ 10.10,4.20,10.50

GLOBAL CINEMAS RELEASE



టికెట్ ధర: 150/-,100/-, 55/-

సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15 | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,9.30

GLOBAL CINEMAS RELEASE



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రామకృష్ణ 70 ఎంఎం - అబిడ్స్

GLOBAL CINEMAS RELEASE

శభాష్ రమేష్

● కౌలు భూమిలో సేంద్రియ సాగు
● ఐదేళ్లుగా కూరగాయలు పండిస్తున్న యువరైతు
● తక్కువ పెట్టుబడి.. అధిక దిగుబడి
● సంతల్లో నేరుగా ప్రజలకు విక్రయం

ఇంటర్ వరకు చదువుకున్న అతడు ఒకరి కింద పని చేయడం ఇష్టం లేక వ్యవసాయాన్ని ఎంచుకున్నాడు. సొంత భూమి లేకున్నా.. కౌలుకు తీసుకుని మరీ సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. గత ఐదేళ్లుగా రెండు ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్నాడు. దిగుబడులను సైతం దళారులపాలు చేయకుండా ఎక్కడ సంత జరిగితే అక్కడికి వెళ్లి తానే నేరుగా అమ్ముతున్నాడు. దీంతో ఇటు రైతుకు.. అటు వినియోగదారులకు మేలు జరుగుతుందని అంటున్నాడు ఆ యువరైతు. సేంద్రియ పద్ధతిలో పండించిన తాజా కూరగాయలను తక్కువ ధరలకు అందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు రైతు కుందెన రమేష్.



అక్కన్నపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కుందనవానిపల్లి గ్రామానికి చెందిన కుందెన రమేష్ ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. ఐదేళ్ల క్రితం గ్రామంలోనే ఎకరానికి రూ.10 వేల చొప్పున, రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు మొదలుపెట్టాడు. తక్కువ పెట్టుబడితో పంటలు సాగుచేస్తూ మంచి ఆదాయం పొందుతున్నాడు.

అన్ని రకాల కూరగాయలు..

టమాట, బెండకాయ, కాకరకాయ, చిక్కుడుకాయ, బీరకాయ వంటి అన్ని రకాల కూరగాయలు సాగు చేస్తున్నాడు. వీటికి ఎలాంటి రసాయనిక ఎరువులు, మందులు పిచికారి చేయకుండా సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నాడు. ప్రస్తుతం బెండ, చిక్కుడు, టమాట, కాకర తోటలు వేశాడు. పండించిన తాజా కూరగాయలను అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లోని గ్రామాలతోపాటు ఎక్కడ సంత జరిగితే అక్కడికి తీసుకెళ్లి దళారులకు విక్రయించకుండా తానే సొంతంగా తక్కువ ధరలకే అమ్ముతున్నాడు. దీంతో నిమిషాల్లోనే అన్ని కూరగాయలు అమ్ముడవుతున్నాయని ఆయన చెబుతున్నాడు.

తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం

తక్కువ ఖర్చుతో కూరగాయలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు యువరైతు రమేష్. డ్రిప్ సిస్టం ద్వారా నీరు అందిస్తూ సేంద్రియ పద్ధతిలోనే సాగు చేస్తున్నాడు. ఎలాంటి ఎరువులు, రసాయనిక మందులు వాడకపోవడంతో చాలావరకు పెట్టుబడి ఆదా అవుతుందని, సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడి కూడా వస్తుందని చెబుతున్నాడు.



ఒకరి కింద పని చేయడం ఇష్టం లేక..

ఇంటర్ వరకు చదువుకున్నాను. ఒకరి కింద పనిచేయడం ఇష్టం లేక కూరగాయల సాగును ఎంచుకున్నా. సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండిస్తుండడంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం లభిస్తుంది. కష్టానికి తగిన ఫలితం వస్తుండడంతో సంతోషంగా ఉంది.

-కుందెన రమేష్, యువరైతు,
కుందనవానిపల్లి, అక్కన్నపేట మండలం

రెండున్నర ఎకరాల్లో సాగు చేశా



యాసంగిలో జీరో టిల్లేజీ పద్ధతి ద్వారా మొక్కజొన్న సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుంది. గత మూడు సంవత్సరాలుగా ఇదే పద్ధతిలో సాగు చేస్తున్నాం. దున్నుడు ఖర్చు తప్పుతుంది. విత్తనాలు, ఎరువులు కూడా తక్కువగానే పడుతున్నాయి. ఎకరాకు 30 నుండి 40 క్వింటళ్ల వరకు దిగుబడి వస్తుంది.

-గుగులోతు బక్షీనాయక్, రైతు,
కేశనాయక్‌తండా, అక్కన్నపేట మండలం

పెట్టుబడి ఆదా అవుతుంది..



ప్రస్తుతం వరికోతలు కోసిన రైతులు అదే పొలంలో దుక్కి దున్నకుండానే జీరో టిల్లేజీ పద్ధతి ద్వారా మొక్కజొన్న సాగు చేయవచ్చు. దీంతో సమయం ఆదాతో పాటు పెట్టుబడి తక్కువ అవుతుంది. పంట దిగుబడి అధికంగా వస్తుంది. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

-తస్లీమా సుల్తానా,
అక్కన్నపేట మండల వ్యవసాయధికారి,

స్ఫూర్తి..

దున్నకుండానే మక్క సాగు

● జీరో టిల్లేజీ పద్ధతిలో పంట
● ఖర్చు, నీరు ఆదా.. అధిక దిగుబడి
● ఆసక్తి చూపుతున్న అన్నదాతలు

అక్కన్నపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో రైతులు మక్కజొన్న సాగుపై మక్కువ చూపుతున్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలతో రైతులు జీరో టిల్లేజీ పద్ధతిలో మక్కజొన్న సాగు చేస్తున్నారు. పెట్టుబడి తక్కువ అధిక దిగుబడి వస్తుండడంతో మెట్ట ప్రాంతమైన అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో రైతులు జీరో టిల్లేజీ సాగుకు ఆసక్తి చూపుతున్నారు.

జీరో టిల్లేజీ సాగు పద్ధతి...

వరి పంట కోసిన తర్వాత దుక్కి దున్నకుండానే నీరు పెట్టి పొలాన్ని తడుపుతారు. అనంతరం తాళ్లతో రెండు వైపులా కొయ్యలు పాతి తాళ్ల లైన్‌లో మక్కజొన్న విత్తనాలు నాటుతారు. దీంతో దుక్కి దున్నుడు, కూలీలకు డబ్బులు తప్పుతాయి. విత్తనాలు తక్కువ మోతాదులో వేయడం వల్ల విత్తనాలు కూడా ఆదా అవుతాయి. ఎరువులు సైతం తక్కువ మోతాదులో వేయాల్సివస్తుంది. ఎకరాకు రూ.10 వేల వరకు ఖర్చు తగ్గడంతోపాటు అధిక దిగుబడి వస్తుంది. తక్కువ నీటితో మొక్కజొన్న పంట పూర్తవుతుంది.



క్రైం కార్నర్

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం



బక్కప్ప (ఫైల్)

అల్లాదుర్గం, నవంబరు 19(ఆంధ్రజ్యోతి) : అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చేవెళ్ల గ్రామానికి చెందిన మేడికుంద బక్కప్ప (38) ఈ నెల 15న ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో అతడి భార్య రుక్మిణి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, మంగళవారం గ్రామానికి చెందిన సంతోష్ పొలంలో కూలీలు పత్తి ఒలుస్తుండగా బక్కప్ప మృతదేహం కనిపించింది. సమాచారం అందుకు పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమర్టానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ దగ్ధం



దగ్ధమవుతున్న హార్వెస్టర్

వర్గల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హార్వెస్టర్ దగ్ధమైన సంఘటన వేలూరులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ సమీపంలో రైతు ఉప్పరి రామస్వామికి చెందిన వ్యవసాయ పొలంలో మంగళవారం అదే గ్రామానికి చెందిన శ్రీశైలంకు చెందిన హార్వెస్టర్‌తో వరికోత చేపడతున్నారు. ప్రమాదవశాత్తు పైనున్న విద్యుత్తు వైర్లు దానికి తగలడంతో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కిందకు దూకాడంతో ప్రమాదం తప్పింది. రైతులు మంటలు ఆర్పేందుకు చేసిన ప్రయత్నం విఫలమవడంతో మిషన్ పూర్తిగా దగ్ధమైంది.

ద్విచక్రవాహనం పైనుంచి జారిపడి మహిళ మృతి



పద్మావతి(ఫైల్)

మర్కుక్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి మహిళ మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మర్కుక్ మండలం గణేష్‌పల్లి గ్రామానికి చెందిన ఎర్ల పద్మావతి(49) తన కొడుకు భాస్కర్‌రెడ్డితో మంగళవారం ఉదయం గజ్వేల్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు పద్మావతి ద్విచక్ర వాహనం పై నుంచి జారి కిందపడింది. తీవ్ర గాయాలైన ఆమెను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బకాయి వేతనాలు ఇప్పించాలి

● ప్రిన్సిపాల్ లింగారెడ్డికి గురుకుల సిబ్బంది వినతి

నారాయణఖేడ్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మూడు నెలల బకాయి వేతనాలను ఇప్పించాలని ఖేడ్ శివార్లలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకులం పాఠశాల, కళాశాల పార్ట్‌టీం టీచర్లు, అధ్యాపకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రిన్సిపల్ లింగారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. వేతనాలు రాక కుటుంబ పోషణ భారమవుతుందని పేర్కొన్నారు. గురుకులానికి రావడానికి వాహనంలో పెట్రోలు పోయించుకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. విద్యార్థులకు అన్యాయం జరుగకూడదని తాము విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. వేతనాలు చెల్లించని పక్షంలో విధులకు హాజరు కాబోమని స్పష్టం చేశారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం



సిద్దిపేట కల్చరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట కోమటి చెరువు కట్టపై మంగళవారం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన శివ లింగానికి భక్తులు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం దీపాలు వెలిగించి కోమటి చెరువులో వదిలారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. విరధర్మ పీఠాధిపతులు కార్యక్రమానికి హాజరై ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



జనగణనలోనే కులగణన చేపట్టాలి

● బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ నందగోపాల్



సమరభేరి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం కోర్ కమిటీ

మెదక్ అర్బన్, నవంబరు19(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన జనగణనలో కులగణన కూడా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ నందగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 25న రవీంద్రభారతిలో నిర్వహించే సమరభేరి పోస్టర్‌ను సంఘం కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని, బీసీ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపొందించాలన్నారు. బీసీకు సామాజిక రక్షణ, భద్రత కల్పించేందుకు బీసీ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమరభేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రక్షక దళ చైర్మన్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులతో కలిసి నియామకపత్రాన్ని అందుకుంటున్న పల్లె వరుణ్‌కుమార్ (ఫైల్)

ఒకేసారి మూడు ఉద్యోగాలు

జహీరాబాద్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి) : నేటి ఆధునిక యుగంలో ఉన్న పోటీకి తట్టుకుని పరీక్షల్లో నెగ్గి ప్రభుత్వ కొలువులు సాధించడం కష్టమే. కానీ, లక్ష్యం చేరుకునే వరకూ పట్టువిడవకుండా రేయింబవళ్లు కష్టపడి చదివి ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లికి చెందిన పల్లె వరుణ్‌కుమార్. 2022లో రవాణా శాఖలో ఏఎంవీఐ, ఇరిగేషన్ శాఖలో ఏఈ, ఏఈఈల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడగా, 2023లో పరీక్షలు జరిగాయి. దీనికి సంబంధించి ఒక్కొక్కటిగా ఇటీవల ఫలితాలు వెలువడగా మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. చివరకు ఏఎంవీఐ ఉద్యోగంలో చేరేందుకు ఈ నెల 11న రవాణాశాఖ ఉన్నతాధికారుల నుంచి నియామకపత్రం అందుకున్నాడు. అంతేకాకుండా ఏఎంవీఐ, ఏఈ ఫలితాల్లో రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధించి ఔరా అనిపించాడు. దీంతో స్థానికుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గౌరవప్రదమైన హోదాలో ఉండాలనే ఆకాంక్షతో పట్టుబట్టి చదివి గెజిటెడ్ ఉద్యోగం సాధించడం గర్వంగా ఉందని, తన చదువంతా జహీరాబాద్, హైదరాబాద్‌లోనే సాగిందని ఈ సందర్భంగా పల్లె వరుణ్‌కుమార్ తెలిపారు.

బాలల కేసుల్లో మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

● జిల్లా బాలల న్యాయమండలి సభ్యుడు వాసు

మెదక్, నవంబరు 19, (ఆంధ్రజ్యోతి) : పిల్లలకు సంబంధించిన కేసుల విషయంలో పోలీసు సిబ్బంది, న్యాయవాదులు, ప్రభుత్వ ఉద్యోగులు మానవతా దృక్పథంతో నడుచుకోవాలని జిల్లా బాలల న్యాయ మండలి సభ్యుడు వాసు అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మంగళవారం మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీ శారదను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జువైనల్ జస్టిస్ బోర్డు (పిల్లల సంరక్షణ ,రక్షణ) చట్టంలో భాగంగా నేరారోపణతో నిర్బంధించబడిన పిల్లలను జువైనల్ జస్టిస్ బోర్డు ముందు ప్రవేశపెట్టాలే కానీ సాధారణ క్రిమినల్ కోర్టు ఎదుట హాజరు పర్చకూడదని సూచించారు. పిల్లలను వారి నేర కార్యకలాపాల వ్యవహారాలతో దోషిగా నిందించకూడదన్నారు. పలు కారణాల వల్ల తల్లిదండ్రులు తమకు పుట్టిన పిల్లల పోషణ భారమై శిశువులను పారవేయడం, లేదా వదిలివేయడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారికోసం ప్రభుత్వం శిశు గృహ ఏర్పాటు చేసిందన్నారు.

సారూ.. మీ జాడెక్కడ?

● సర్వే సాకుతో ఇటు కార్యాలయం, అటు సర్వే రెండింటికీ డుమ్మా..
● నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



మూసి ఉన్న గది తలుపు



ఖాళీగా దర్శనమిస్తున్న ఎంపీడీవో కుర్చీ

వెల్దుర్తి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి). సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడితే పర్యవేక్షించాల్సిన అధికారులు విధులకు గైర్హాజరు అవుతున్నారు. వెల్దుర్తి మండల ఎంపీడీవో మంగళవారం మధ్యాహ్నం వరకు కార్యాలయానికి రాలేదు. దీంతో గది తలుపులు మూసిఉండగా, ఖాళీ కురిచ దర్శనమిచ్చింది. దీనిపై కార్యాలయ సిబ్బందిని అడగగా.. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని ఒకరు, సర్వే పరిశీలనకు వెళ్లారని మరొకరు పొంతనలేని సమాధానం చెప్పారు. ఎంపీడీవోను ఫోన్‌లో సంప్రదించగా తాను మంగళపర్తిలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలనకు వెళ్లానని తెలిపారు. దీంతో మంగళపర్తి గ్రామానికి వెళ్లి చూడగా, ఎంపీడీవో గ్రామానికి రాలేదని, పంచాయతీ కార్యదర్శితో పాటు సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం చేస్తున్న సర్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుకారిపోతుంది.

ఎన్‌ఎల్‌ఎం స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

● పశు సంవర్ధకశాఖ జేడీ వెంకట్‌రెడ్డి



దౌలాపూర్‌లో గొర్రెల షెడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పశుసంవర్ధకశాఖ జేడీ వెంకట్‌రెడ్డి

జగదేవ్‌పూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్‌ఎల్‌ఎం(నేషనల్ లైవ్ స్టాక్ మిషన్) స్కీంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ జేడీ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం జగదేవ్ పూర్ మండలంలోని దౌలాపూర్, ధర్మారం గ్రామంలోని ఇద్దరి రైతులకు నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకం ద్వారా మంజూరైన షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జగదేవ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎల్‌ఎం స్కీమ్ ద్వారా రైతులు గడ్డి పెంపకం, గొర్రెల పెంపకం, మేకల పెంపకం, పందుల పెంపకం వంటి కార్యక్రమాలను చేపట్టుకోవచ్చని తెలిపారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 26 నుంచి పశుగణన వివరాలను యాప్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. పశువులకు నూతన విధానం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయిస్తే ఆడ దూడలు జన్మిస్తాయని తెలిపారు. గాలికుంటు, చిటుకు వ్యాధి నివారణకు పశువులకు తప్పనిసరిగా టీకాలను వేయించాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ అడిషనల్ డైరెక్టర్ రమేష్, మండల అధికారి శ్వేత పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో జాప్యం చేస్తే యుద్ధమే

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్



సమావేశంలో మాట్లాడుతున్న నరేశ్

గజ్వేల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో జాప్యం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల సమీక్షా సమావేశాన్ని ముంద్రాతి కృష్ణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరితో కలసి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పటికే 11062 టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు పెర్క పరుశరాములు, మాసాయిపేట యాదగిరి, మైస రాములు, మల్లిగారి యాదగిరి, లింగంపల్లి శ్రీనివాస్, శనిగారి రమేశ్, ఉబ్బని ఆంజనేయులు, బుచ్చేంద్ర, యాదగిరి, పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

భూముల పరిశీలన



భూముల రికార్డులు పరిశీలిస్తున్న శిక్షణా కలెక్టర్ మనోజ్‌కుమార్

జిన్నారం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టాయ్యపల్లిలో 166 సర్వే నంబరు భూములను శిక్షణా కలెక్టర్ మనోజ్‌కుమార్ పరిశీలించారు. మంగళవారం గ్రామంలో పర్యటించిన ఆయన గతంలో అసైన్డ్‌మెంట్ కింద కేటాయించిన భూముల వివరాలను పరీక్షించి సేకరించారు. దీనికి సంబంధించిన రికార్డులను తహసీల్దార్ కార్యాలయంలో కూడా పరిశీలించారు. కొందరు రైతులు గతంలో తమకు కేటాయించిన అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కుల కోసం దరఖాస్తు చేయగా.. అధికారులు పరిశీలన జరిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, ఆర్ఐ జయప్రకాష్‌నారాయణ, మాజీ సర్పంచులు ప్రకాశంచారి, నీరుడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిడ్డంగి ఉన్నా.. ఉపయోగించుకోరేం?

- లక్షలతో నిర్మించినా నిరుపయోగమే
- పౌరసరఫరాల గిడ్డంగి చుట్టూ పిచ్చి మొక్కలు, గడ్డి పొదలు
- మందుబాబులకు అడ్డాగా గిడ్డంగి

చిన్నకోడూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): లక్షలు ఖర్చు చేసి నిర్మించిన పౌరసరఫరాల సంస్థ గిడ్డంగి ఏళ్లుగా నిరుపయోగంగా మారింది. మండలంలోని మెట్టుపల్లి శివారులో పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి నిర్మాణం పూర్తి చేసి 2015లో ప్రారంభించారు. అందులో కొన్ని రోజుల పాటు పౌరసరఫరాల శాఖకు సంబంధించిన బియ్యం బస్తాలు, గోనె సంచులను నిల్వ చేశారు. అనంతరం ఏళ్ల తరబడిగా ఆ గిడ్డంగిలో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకపోవడంతో చుట్టూ పిచ్చి మొక్కలు, గడ్డి పొదలు ఏపుగా పెరిగి చెత్త, చెదారంతో దర్శనమిస్తుంది.

మందుబాబులకు అడ్డాగా ...

గిడ్డంగి నిరుపయోగంగా ఉండటంతో కాంపౌండ్‌ను మందుబాబులు అడ్డాగా మార్చుకుని అక్కడ మద్యం సేవిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతున్నదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు నిరుపయోగంగా ఉన్న గిడ్డంగిని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.



గిడ్డంగి చుట్టూ మొలిచిన పిచ్చి మొక్కలు, చెట్ల పొదలు, ఇన్‌సెట్‌లో గిడ్డంగి ఆవరణలో ఖాళీ మద్యం సీసాలు

విగ్రహ ప్రతిష్ఠాపనకు రావాలని ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వానం

కుకునూరుపల్లి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ముద్దాపూర్‌లోని పెద్దమ్మతల్లి ఆలయంలో పెద్దమ్మ పెద్దిరాజు విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంబ ప్రతిష్ఠ కార్యక్రమానికి రావాలని ముదిరాజ్ సంఘం, బీఆర్ఎస్ నాయకులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకి మంగళవారం ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, దేవిరవీందర్, అమరేందర్, బచ్చలి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా పోతిరెడ్డి రాజు



దూళిమిట్ట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సీపీఎం దూళిమిట్ట మండల నూతన కార్యదర్శిగా పోతిరెడ్డి రాజును మండల 2వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాబోయే కాలంలో మండలంలోని పలు సమస్యలపై పలు రకాల పోరాటాలు చేయాలని తీర్మానించారు. మండల కమిటీ సభ్యులుగా చొప్పరి ప్రసాద్, సత్యనారాయణ, మల్లం రమేష్, రాజు, ప్రభాకర్, మహేష్‌లను ఎన్నుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా

సిద్దిపేట క్రైం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ సిబ్బందితో కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వాహన తనిఖీల్లో ఆరుగురు మద్యం సేవించి పట్టుబడ్డారు. వారిని మంగళవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా విచారణ చేసి ఆరుగురికి రూ.10,000 జరిమానా విధించారు.

రెవెన్యూ డివిజన్ సాధనలో కీలక భూమిక పోషించాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు రెవెన్యూ డివిజన్ సాధనకోసం కలిసి వచ్చే పార్టీలు, సంఘాలతో పని చేస్తూ బీఆర్ఎస్ కీలకభూమిక వహించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణంలోని ఓ గార్డెన్స్‌లో మంగళవారం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళిమిట్ట మండలాల బీఆర్ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల నాయకులు తమ అభిప్రాయాలను వెల్లబుచ్చిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలోనే చేర్యాలకు రెవెన్యూ డివిజన్ తీసుకువచ్చేందుకు తాను కృషిచేసిన ప్పటికీ ఎన్నికల కోడ్ అడ్డురావడం, ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడంతో సాకారం కాలేదన్నారు. అయినప్పటికీ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వంలో కదలిక తీసుకువచ్చానన్నారు.

అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పట్టణంతో పాటు పలు గ్రామాలలో పర్యటించి పలువురిని పరామర్శించడంతో పాటు శుభకార్యాలలో పాల్గొని అభినందనలు తెలిపారు.



పెద్దరాజుపేటకు చెందిన బొంగురం రాములును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఆకునూరులో అలరించిన చిందుయక్షగాన నాటకం

చేర్యాల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రభాషా సాంస్కృతికశాఖ సహకారంతో శ్రీ రాజరాజేశ్వర్ జానపదాకళాబృందం కళాకారులు మంగళవారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో నిర్వహించిన చిందుయక్షగాన నాటకం ఆహుతులను అలరించింది.



చిందుయక్షగానం చేస్తున్న కళాకారులు

పేదల పక్షపాతి ఇందిరాగాంధీ

నిరుపేదల పక్షపాతి మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ అని నాయకులు పేర్కొన్నారు. ఆమె జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ ఆమె సేవలను కొనియాడారు. – న్యూస్ నెట్‌వర్క్



గజ్వేల్ పట్టణంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి



సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చేర్యాల: కొమురవెల్లిలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

- డివిజన్ వ్యవసాయశాఖ అధికారి

కొండపాక, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని గజ్వేల్ డివిజన్ వ్యవసాయశాఖ అధికారి బాబునాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయిల్‌పామ్ తోటలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులు పంటలు దిగుబడి వచ్చిందన్నారు. వారికి టన్నుకు 19 వేల రూపాయలు లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతులందరూ ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ, ఏఈవో మౌనిక, సంధ్య రైతులు పాల్గొన్నారు.



అంకిరెడ్డిపల్లిలో ఆయిల్‌పామ్ తోటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

భూమి కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ పరిహారం

- ఆర్డీవో రామ్మూర్తి

కోహెడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో భూములు కోల్పోతున్న ప్రతి ఒక్క రైతుకు పరిహారం అందజేస్తామని హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి అన్నారు. కూరెళ్ల గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం కెనాల్ ముంపు బాధితుల గ్రామసభలో ఆయన మాట్లాడారు. కెనాల్ ఆవశ్యకత, అవసరాన్ని రైతులకు వివరించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఆయనవెంట ఇన్‌చార్జి తహసీల్దార్ దేవేంద్ర, భూ సేకరణ డీటీ అరవింద్, ఆర్ఐ బూడిద ఎల్లయ్య, నీటి పారుదలశాఖ ఈఈ రమేష్, డీఈఈ రేష్మ, రెవెన్యూ, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో రామ్మూర్తి

'సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా చూడాలి'


మద్దూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించేలా చూడాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జనగామ నియోజకవర్గ సర్వే ప్రత్యేకాధికారి శ్రీరామ్‌రెడ్డి సూచించారు. మండల తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించిన పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ ఏజీ రహీంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పంట పొలాల్లో వరి కొయ్యలను కాల్చొద్దు

ములుగు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి ప్రగతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతులకు మంగళవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి కొయ్యలను కాల్చడం వల్ల వేడితో భూమి సారాన్ని కోల్పోతుందన్నారు. ఆమెవెంట మండల ఏఈవో పృథ్వీతో పాటు రైతులు పాల్గొన్నారు.

- మద్దూరు: రైతులు వరి కోతలు ముగియగానే వరి కొయ్యలను కాల్చరాదని, దీనివల్ల భూమిలో ఉండే సూక్ష్మజీవులు నశించిపోతాయని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ఓ రైతు వరిపొలాన్ని సందర్శించి మాట్లాడారు. ఆయనవెంట ఏఈవో అఖిల్, రైతులు ఉన్నారు.
- కోహెడ: వరి, ఇతర పంట అవశేషాలను దహనం చేయడం వల్ల కలిగే నష్టాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులకు ఏఈవో టీ ప్రణీత అవగాహన కల్పించారు. మండలంలోని వర్కోలులో క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ.. రైతులు పంట మిగుల్లను కాల్చకుండా ప్రకృతి పద్ధతులు అనుసరించాలన్నారు.

నాచగిరిలో కార్తీక దీపోత్సవం




వర్గల్: నాచగిరి క్షేత్రంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు, అధికారులు

వర్గల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో 18వ రోజు మంగళవారం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ నేతృత్వంలో ఆలయ మండపంలో జ్యోతులు వెలిగించారు.

మండలంలోని మజీద్‌పల్లి శివాలయంలో శివపార్వతీల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉదయం శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు గుడాల మనోహర్, కృష్ణమూర్తి, గ్రామస్థుల ఆధ్వర్యంలో శివ పార్వతీల కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీగా పాల్గొన్నారు.

- చేర్యాల: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీకదీపోత్సవం సందర్భంగా మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ మండపంలో మల్లన్న చిత్రముఖ ఆకారంలో జ్యోతులను వెలిగించారు.



చేర్యాల: మల్లన్న ముఖచిత్రంతో ప్రజ్వరిల్లుతున్న జ్యోతులు

తడిపొడి చెత్తను వేరుచేయాలి

- డీపీవో దేవకీదేవి

నంగునూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తడి పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు ఎరువు తయారయ్యేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ జిల్లా అధికారి దేవకీదేవి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పాలమాకులలో మంగళవారం పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. గ్రామంలోని నర్సరీ, బృహత్ పల్లె ప్రకృతి వనంలోని మునగ చెట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌రావు, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనిత, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

- మద్దూరు: ఉపాధిహామీ పథకంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో తీర్మాణం చేసిన పనులను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు. మండలంలోని రేబర్తిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మరగుదొడ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీవో వీరరాజు, టీఏ వెంకటమ్మ, సెక్రటరీ మాదవ్ జాదవ్, ఎఫ్ఏ అయిలయ్య, హెచ్ఎం చంద్రబాను, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.
- చేర్యాల: ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని చేర్యాల మండలం శబాషీగూడెం ఎంపీ పీఎస్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మరాఠీ సంతోశ్, పంచాయతీ కార్యదర్శి రాగుల రాంబాబు, సీడీపీవో రమాదేవి తదితరులు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.



చేర్యాల: చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య

గజ్వేల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మూడు నెలలుగా జిల్లాలో గ్రామపంచాయతీలలో పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, చెక్కులు పంపించినా కార్మికుల ఖాతాల్లో జమకావడం లేదన్నారు. ఆయనవెంట సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, రంగారెడ్డి, వెంకటాచారి తదితరులున్నారు.

'కార్పొరేట్' కు కొమ్ముకాస్తున్న కేంద్రం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

మద్దూరు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కేంద్రం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నదని, రాష్ట్రంలో ఆరు గ్యారంటీల గారడీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జెండాను ఎగురవేసి అనంతరం ఓ గార్డెన్‌లో మండల కమిటీ సభ్యుడు ఎండీ షఫీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, సత్తిరెడ్డి, సభ్యులు వెంకట్‌మావో, యాదగిరి పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులతో జయశ్రీ

సిద్దిపేట కల్చరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆడిట్ ఆఫీసర్ జయశ్రీ హాజరయ్యారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీలత, లైబ్రేరియన్స్ డి. రాజు, కే. రాజు తదితరులున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి బలవన్మరణం



స్వామి(ఫైల్)

గజ్వేల్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కుటుంబకలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జాలిగామలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎక్కాల స్వామి(43) గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడికి అప్పులు ఉండడంతో వాటిని తీర్చేందుకు భూమి అమ్ముదామని నెల రోజుల నుంచి భార్యకు చెబుతున్నాడు. భూమి అమ్మొద్దని కష్టం చేసుకొని అప్పులు తీర్చుదామని ఆమె అనడంతో తీవ్ర మనస్తాపానికి గురైన స్వామి సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గొడవల కారణంగా అతడి భార్య వారం రోజులుగా అదే గ్రామంలో ఉన్న అత్తమామల వద్ద ఉంటున్నది. మంగళవారం ఉదయం వరకు నిద్ర లేవకపోవడంతో భార్య మేనల్లుడికి ఫోన్ చేసి డోరు పగలగొట్టి చూసేసరికి మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

వివాహిత ఆత్మహత్య కేసులో వ్యక్తి అరెస్ట్

మర్కుక్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వివాహితను వేధించి ఆమె ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఇస్తారి రమేష్(30) అనే యువకుడికి కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రియాంక(27) అనే యువతితో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వారికి ఇద్దరు సంతానం. ఎర్రవెల్లికికి చెందిన కుంట భాస్కర్(32) అనే యువకుడు కొద్ది కాలంగా ప్రియాంకను వేధిస్తుండడంతో ఆమె మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ప్రియాంక తల్లి కిష్టవ్వ మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో భాస్కర్‌పై చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి మంగళవారం భాస్కర్‌ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి

ములుగు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి హెచ్చరించారు. మండలంలోని లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రిలో మంగళవారం విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. తోటి విద్యార్థులను, జూనియర్లను ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాగింగ్ అనేది ఒక విష సంస్కృతి అని, దాని జోలికి ఎవ్వరూ వెళ్లవద్దని సూచించారు. ర్యాగింగ్ చట్టం ప్రకారం ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుంచి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడికల్ చైర్మన్ డాక్టర్ యాకయ్య, ప్రొఫెసర్లు, సీఐ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖంను పరిశీలించిన అధికారులు

దుబ్బాక, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మర్‌పల్లి పటేల్ చెరువు శిఖం భూమిని మంగళవారం నీటిపారుదలశాఖ డీఈఈ శ్రీకాంత్ పరిశీలించారు. రెండు రోజుల క్రితం మల్లన్నసాగర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటరీ కాలువ తన భూమిలో నుంచి తీసుకెళ్తున్నారని మహిళా రైతు ఆత్మహత్య యత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. కాలువ పనులను పరిశీలించిన డీఈఈ మాట్లాడుతూ.. పటేల్‌చెరువులో భూమిని మల్లవ్వ ఆక్రమించుకుని, రైతులకు కౌలుకు ఇచ్చిందని ఆరోపించారు. అంతేగాక ఆమె సాగుచేస్తున్న భూమికి ఎలాంటి పత్రాలుగానీ, పాస్‌బుక్‌లుగానీ లేవన్నారు.

'రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి'

ములుగు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్ విమర్శించారు. పార్టీ పిలుపు మేరకు కిసాన్‌మోర్చా ములుగు మండల అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు వరిధాన్యానికి 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అందించలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మధు, వీరేష్, కొండు నర్సింహులు, నక్క హరికృష్ణ, మహేష్‌యాదవ్, మహేష్‌గౌడ్, చిరంజీవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

'గెలుపోటములను సమానంగా తీసుకోవాలి'

సిద్దిపేట టౌన్, నవంబరు19(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ క్రీడాకారులకు సూచించారు. సిద్దిపేట పట్టణంలోని స్టేడియంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా నిర్వాహకుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గ్యాదరి మధు, గాయాజుద్దీన్, నజ్జు, అమానుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



పవిత్ర

గజ్వేల్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉత్తర ప్రదేశ్‌లో డిసెంబరు 10 నుంచి నిర్వహించే ఎస్‌జీఎఫ్ అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ కాలనీ విద్యార్థిని పవిత్ర ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ తెలిపారు. ఇటీవల చేగుంటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ద్వితీయస్థానం సాధించడంలో ముఖ్య భూమిక పోషించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు కరీమొద్దీన్, ఉపాధ్యాయబృందం తదితరులు అభినందించారు.

చిత్ర లేఖన, కథల పోటీలో విద్యార్థుల ప్రతిభ

కోహెడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని శ్రీనిధి హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచింది. అలాగే హైదరాబాద్‌లో బాల సాహిత్య పీఠం నిర్వహించిన కథల పోటీలో 8వ తరగతి విద్యార్థిని దీక్షిత కథ రాష్ట్రస్థాయి బహుమతి అందుకుంది. ఈ విద్యార్థునీలను మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సరళ, ఉపాధ్యాయులు అభినందించి సన్మానం చేశారు. విద్యార్థులకు తగిన శిక్షణను ఇచ్చి, ప్రోత్సహించిన ఉపాధ్యాయులు రచ్చ జగదీశ్వర్‌ను హెచ్ఎం సరళ, ఉపాధ్యాయులు అభినందించారు.

చెరువుకు చేరని చేపపిల్ల

ఐదో పేజీ తరువాయి

పూర్తిస్థాయిలో కాంట్రాక్టర్లకు చెల్లించలేదు. దీంతో ఈ సీజన్‌లో మూడుసార్లు టెండర్లను పిలిచినా ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రాలేదు. చివరికి రాజకీయ ఒత్తిడితో ఒక కాంట్రాక్టర్ ముందుకు వచ్చినా, బిల్లులు వస్తాయో రావోనని జారుకున్నట్టు ప్రచారం జరుగుతుంది.

అసలు కొర్రమీను పంపిణీ లేదు

ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు కొర్రమీనును అందించిన దాఖలాలు లేవు. అంతేగాక మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కొర్రమీను, గురిజ, మార్పు, ఇంగిలికం, జెల్ల, బంగారుతీగ లాంటి చేపలను మాత్రమే స్థానికంగా ప్రజలు తినడానికి ఇష్టపడుతారు. సొసైటీలు, మత్స్యకారులు తమ సొంత డబ్బులతోనే వీటిని కొనుగోలు చేసి, చెరువుల్లో వేస్తున్నారు. ప్రభుత్వం డిమాండ్‌కు తగిన విత్తనాలను అందించడం దేవుడెరుగు..? కనీసం వేయాల్సిన విత్తనాలకు అతీగతీ లేకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది.

'మత్స్య భరోసా' పథకాన్ని ప్రవేశపెట్టాలి



ప్రభుత్వం చేపపిల్లల కొనుగోలు స్వేచ్ఛను మత్స్యకారులకు, సొసైటీలకే అప్పగించాలి. ప్రతీ ఏటా ప్రభుత్వం ఇచ్చే చేపలు సకాలంలో రావడం లేదు. వచ్చినా సగానికిపైగా నాణ్యమైనవి కాకపోవడంతో చనిపోతున్నాయి. కాంట్రాక్టర్ ద్వారా వచ్చే చేపలు, పర్సెంటేజీల పేరుతో అధికారులు, ప్రజాప్రతినిధులు తిన్న తరువాతే మిగిలిన నిధులతో చేపలు చెరువులకు చేరుతున్నాయి. రైతు భరోసాలాగా మత్స్య భరోసా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలి. దీని ద్వారా స్థానికంగా డిమాండ్ ఉండే చేప విత్తనాలను తెచ్చుకుని, ఉపాధి పొందే అవకాశం ఉంటుంది.

– గుండవేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ మత్స్యకారుల సంఘం